క్లుప్తంగా

శక్తి యాప్‌పై అవగాహన అవసరం

చీరాల అర్బన్: శక్తి యాప్‌పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్‌ఐ హరిబాబు అన్నారు. మంగళవారం చీరాల మండలం ఈపూరుపాలెంలోని తేజ స్కూల్‌లో సబ్‌డివిజన్ శక్తి బృందం, ఈపూరుపాలెం ఎస్సై ఎ.చంద్రశేఖర్‌లు విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రికవరీ త్వరగా జరిగేలా చూడాలి

ఇంకొల్లు(చినగంజాం): గ్రామ సంఘాల రికవరీలు నూరు శాతం త్వరితంగా జరిగేలా చూసుకోవాలని డీఆర్‌డీఏ వెలుగు డీజీఎం సునీత అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో మంగళవారం మండల గ్రామ సంఘాల సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏజీఎం బి. సతీష్, శ్రీనిధి మేనేజర్ జె. కామేశ్వరి, సీసీలు హాజరయ్యారు.

అదుపు తప్పిన బైక్.. యువకుడికి గాయాలు

బల్లికురవ: బైక్‌పై వెళుతుండగా అదుపుతప్పి కిందపడటంతో ఓ యువకుడు గాయాల పాలయ్యాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి అంబడిపూడి– కొమ్మినేనివారిపాలెం రోడ్డులో జరిగింది. అందిన సమాచారం ప్రకారం కొప్పరపాడు గ్రామానికి చెందిన సురేష్ పనినిమిత్తం బల్లికురవ వచ్చి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. సురేష్ రోడ్డుకు అడ్డంగా పడటంతో ట్రాఫిక్‌కు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. జేబులో ఉన్న ఫోన్‌కుతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

ఆశ వర్కర్ల పాత్ర కీలకం

అద్దంకి: హెచ్ఐవీ వ్యాధి ద్వారా కలిగేమరణాలను తగిచడంలో ఆశ వర్కర్లది కీలక పాత్ర అని స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ ఐటీసీ కౌన్సిలర్ రమేష్ అన్నారు. మంగళవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.

ఉల్లాస్ -అక్షరాంధ్రపై సమీక్ష

యద్దనపూడి: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ షేక్ మహ్మద్ అఖీబ్ జావెద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ఉల్లాస్ -అక్షరాంధ్ర కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

క్షయవ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

చీరాల రూరల్: క్షయవ్యాధికి గురైనవారు అప్రమత్తంగా ఉండి వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని వైద్యులు పేర్కొన్నారు. ఆశాడే పురస్కరించుకుని చీరాల టీబీ యూనిట్ ఆధ్వర్యంలో వైకుంఠపురంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

చీరాల రూరల్ : స్థానిక కోర్టు భవన సముదాయంలో ఈనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. సుధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ వలన సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అద్దంకి: రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలైన సంఘటన కెనరా బ్యాంకు వద్ద మంగళవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. ముండ్లమూరు మండలం వేములబండ గ్రామానికి చెందిన కె. అంజమ్మ బ్యాంకు పనిపై అద్దంకి వచ్చింది. ఆమె బ్యాంకులోకి వెళ్లే సమయంలో కారు ఢీ కొట్టడంతో గాయలయ్యాయి.

సంతమాగులూరు(అద్దంకి): రోడ్డు ప్రమాదంలో ఒకొరికి గాయాలైన సంఘటన మండలంలోని వెల్లలచెరువు వద్ద మంగళవారం జరిగిరంది. కారు.. ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారునికి తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రుడిని నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

విధుల్లో అలసత్వం వద్దు

చీరాల టౌన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్దేశిత సమయంలోగా విచారించి పరిష్కరించాలని తహసీల్దార్ కుర్రా గోపికృష్ణ సూచించారు. మంగళవారం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.

మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

చినగంజాం: టెన్త్‌లో మెరిట్ సాధించిన ఇరువురు విద్యార్థినులకు పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదన రెడ్డి నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేశారు. మంగళవారం దాత అక్కల రామకృష్ణారెడ్డి సమకూర్చిన ఆర్థిక సాయం అందజేశారు. టెన్త్‌లో మెరిట్ మార్కులు సాధించిన అక్కల నాగవరలక్ష్మి, గునివిని హరితలకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున అందజేశారు. పార్టీ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు, అక్కల రామకృష్ణారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సంక్షేమంలో నడిపిన మహానేత


చినగంజాంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గాదె మధు సూదన రెడ్డి


బూదవాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మహిళలు


చీరాలలో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

● వాడవాడల వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు

చినగంజాం: రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నియోజక వర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో చినగంజాంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్య, పేదవాడికి ఆరోగ్యం, గృహనిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్, సున్నావడ్డీ పథకం వంటి ప్రజామోద కార్యక్రమాలను చేపట్టి ప్రతి పేదవాని గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. ఆయన కుమారుడు, మాజీ సీఎం జగన్.. అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించారన్నారు. 1200 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు, పర్చూరు, యద్దనపూడి మండల కన్వీనర్‌లు కఠారి అప్పారావు, రావూరి వేణుబాబు, కోట శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్, మాచవరపు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. చినగంజాం మార్కెట్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళలకు చీరలు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాదర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

పర్చూరు(చినగంజాం): మండల కన్వీనర్ కఠారి అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి చర్చించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, బీఆర్ అంబేడ్కర్, వంగవీటి రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నెహ్రూ కాలనీలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని ఉప్పుటూరు, నూతలపాడు, వీరన్నపాలెం, చెరుకూరు, కొత్తపాలెం, ఏదుబాడు తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఎస్సీసెల్ అధ్యక్షుడు నూతలపాటి బలరాం, నాయకులు తోకల కృష్ణమోహన్, ముప్పాళ్ళ రాఘవయ్య, కోట శ్రీనివాసరావు, కట్ట రత్నరాజు, వై. హరిప్రసాద్, తులసి నాగమణి, మల్లా శ్రీనివాసరావు, కె. రమేష్, అల్లడి చెన్నయ్య, బండి రాంబాబు, కూరాకుల ఇస్హాక్, జూపూడి రోశయ్య పాల్గొన్నారు.


అద్దంకి: వైఎస్సార్ పూలమాలలు వేస్తున్న పానెం నరసింహారెడ్డి


దేశాయిపేటలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


చీరాల: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఇంకొల్లులో...

మండలంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. గంగవరం, తాటిపర్తి వారిపాలెం, వంకాయలపాడు వంటి గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో నివాళులర్పించారు.

యద్దనపూడి: పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూధనరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం యద్దనపూడి మండల కార్యకర్తల సమావేశాన్ని మండల కన్వీనర్ రావూరి వేణుబాబు అధ్యక్షతన నిర్వహించారు. నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మువ్వల రాంబాబు, చెరుకూరి వేణు, దొడ్డా రవి, తూబాటి బాలకృష్ణ, పెదవల్లి శ్రీనివాసరావు,షేక్ బుడే, నక్కా పోతిరెడ్డి, మానుకొండ శ్రీనివాసరెడ్డి , యన్నం శ్రీను, కర్లపూడి సుధాకర్, మున్నంగి బసివిరెడ్డి, తనుబొద్ది వీరారెడ్డి, ఆరె అరుణాకర్‌రెడ్డి, ఆరె సంజీవరెడ్డి, జంగా పెదబాబు, కావల అఖీల్, ఏలియా, గొర్రె సురేష్, నల్లపునేని లక్ష్మయ్య, తిరుపతి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రం మార్టూరు ప్రభుత్వ కార్యాలయాల వద్ద గల వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ జంపని వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ చుండి సుజ్ఞానమ్మ నివాళులర్పించారు. అలాగే గాదె మధుసూదన్ రెడ్డి మంగళవారం వలపర్ల ఎస్సీ కాలనీ, సినిమా హాల్ సెంటర్లోని విగ్రహాల వద్ద నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. చిమ్మిరి బండ ఎస్సీ కాలనీలో, ద్రోణాదుల, జొన్నతాళి, తాటివారిపాలెం గ్రామాల్లో నిర్వహించారు.

చీరాల అర్బన్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు యాతం మేరి బాబు, నాయకులు స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పలు విభాగాల అధ్యక్షులు యాతం మేరిబాబు, గవిని శ్రీనివాసరావు, వాసిమళ్ళ వాసు, కోడూరి ప్రసాద్ రెడ్డి, బక్కా అద్దంకిరెడ్డి, వేటపాలెం మండల అధ్యక్షుడు సాదు రాఘవ, డాక్టర్ ఐ.బాబూరావు, డి.శేష గిరి, గోలి గిరి, శిఖా సురేష్, రాజు వెంకటేశ్వరరెడ్డి, కావూరి రమణారెడ్డి, ఖాదర్ మస్తాన్, బి.సుబ్బారావు, ఆసాది అంకాలరెడ్డి, పృథ్వి ధనుంజయ్, చెల్లి బాబూరావు, జాన్ చిరంజీవి, పర్వత శ్రీనివాసరావు, ఎస్.రాజ్‌కుమార్, కౌన్సిలర్లు కంపా అరుణ్, నూర్ మహ్మద్, షేక్ కబీర్, గోసాల అశోక్, మొగిలి శబరి తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం: జెడ్పీటీసీ సభ్యురాలు బండ్ల తిరుమలాదేవి, శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ సత్ర మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు, సజ్జా జోగేశ్వరరావు, నర్సారెడ్డి, పేరిసెట్ల పద్మ, పిచ్చుక సునీత, బులసుల రామలక్ష్మి, బండ్ల బాబు, గుత్తి సదాశివరావు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు పానెం నరసింహారెడ్డి అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో, స్థానిక 20 వవార్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందజేశారు. పార్టీ కార్యాలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అద్దంకి పట్టణ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, మండల కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: బూదవాడ వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బల్లికురవ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వల్లాపల్లి, కూకట్లపల్లి, కొప్పరపాడు, నక్కబొక్కలపాడు, వెలమవారి పాలెం, కొత్తూరు, కొణిదెన, మల్లాయపాలెం, ఉప్పుమాగులూరు, కొమ్మినేనివారి పాలెం, అంబడిపూడి, చెన్నుపల్లి, కొప్పరపాలెం, సోమవరప్పాడులో నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మండల కన్వీనర్ కృష్ణబాబు, దర్శి రామకృష్ణయ్య, గుంజి ఆంజనేయులు, మక్కెన రవి కుమార్, ఆరుమళ్ల సతీష్, గన్నమనేని వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

యద్దనపూడి: మండల కన్వీనర్ రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. చిమటవారిపాలెంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మువ్వల రాంబాబు, గనిపిశెట్టి వెంకట్రావు, గనిపిశెట్టి రమేష్, గనిపిశెట్టి శ్రీనివాసరావు, టంకసాల చెంచురామయ్య తదితరులు నివాళులర్పించారు. జాగర్లమూడిలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్నంగివారిపాలెం మున్నంగి బసివిరెడ్డి, తనుబొద్దివారిపాలెంలో తనుబొద్ది వీరారెడ్డి , గన్నవరంలో చెరుకూరి వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు. పూనురు గ్రామంలో సర్పంచ్ మేకా సుధాకర్ వేడుకలు నిర్వహించారు.

కారంచేడు: వైఎస్సార్ సేవలను ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు మంగళవారం నివాళులర్పించారు. మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్, ఉప్పరపాలెం, ఎస్సీ కాలనీల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద, మండలంలోని స్వర్ణ గ్రామంలోని బ్యాంక్ సెంటర్, ఉత్తరబజారు, కొత్తూరు సెంటర్‌లలో పూల మాలలు వేశారు. ఆదిపూడిలో సర్పంచ్ నాదెండ్ల నాగరాజు, వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి పాల్గొన్నారు. తిమిడెదపాడులో వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, పోతినవారిపాలెంలో ఎంపీటీసీ సభ్యురాలు పాలేరు వీరమ్మ, చెరుకూరి వీరనారాయణ, శ్రీనివాసరావు, శ్యామ్‌కుమార్‌లు, కారంచేడు ఉప్పరపాలెం, ఎస్సీ కాలనీల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద వైఎస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైఎస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జిల్లా యూత్ కమిటీ సభ్యులు యార్లగడ్డ శ్రీకాంత్, దగ్గుబాడులో ముల్లా నూర్ అహ్మద్ పాల్గొన్నారు. స్థానిక హాస్పిటల్‌లో పేదలకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు.

చీరాల రూరల్ : వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు వాసిమళ్ల వాసు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కోడూరి ప్రసాద్‌రెడ్డి, వాసిమళ్ల శ్రీను, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.


యద్దనపూడి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గాదె మధుసూదన రెడ్డి


వలపర్లలో అన్నదానం నిర్వహిస్తున్న గాదె మధుసూదన్ రెడ్డి, నాయకులు


చినగంజాంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్


పర్చూరులో పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మధుసూదన రెడ్డి


మార్టూరులో నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ చుండి సుజ్ఞానమ్మ, నాయకులు


కొత్తరెడ్డిపాలెంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేస్తున్న నాయకులు


కేవీ పాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కృష్ణబాబు


జాగర్లమూడిలో నివాళులర్పిస్తున్న నాయకులు


కారంచేడులో నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీలు


మేదరమెట్లలో నివాళులర్పిస్తున్న నేతలు, కార్యకర్తలు

పంచాయతీరాజ్‌లో పని చేయడం అదృష్టం

బాపట్ల అర్బన్: పంచాయతీరాజ్ శాఖలో మూడు దశాబ్దాలుగా పని చేయటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పంచాయతీరాజ్ ఎస్ఈ ఇ.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఈగా ఉద్యోగ విరమణ చేపట్టిన సందర్భంగా మంగళవారం బాపట్లలోని గౌతమ్ గ్రాండ్‌లో సన్మాన సభ జరిగింది. సభలో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధాలు కొనసాగించే శాఖలో వివిధ హోదాల్లో పని చేయటం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించినప్పుడు మరింత ఉత్సాహంగా ముందుకు పోయానని గుర్తు చేసుకున్నారు. వేణుగోపాల్‌రెడ్డితో పాటు సతీమణి పద్మావతిని సన్మానించారు.


వేణుగోపాల్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు, బి.విష్ణు వర్ధన్ బాబు

డీఈ ఆదినారాయణ, వెంకటేశ్వరెడ్డి, రాజన్‌బాబు, ఏఈ పాల్గొన్నారు.

పుస్తక నిర్వహణ తప్పనిసరిగా చేయాలి

చినగంజాం: గ్రూపు సంఘాలు పుస్తక నిర్వహణ తప్పనిసరిగా చేయాలని వెలుగు డీఎం జి. శ్రీనివాస్ సూచించారు. మండలంలోని వెలుగు డీఆర్డీ ఆధ్వర్యంలో పుస్తక నిర్వాహణపై గత రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం డీఎం జి. శ్రీనివాస్, ఏరీయా కోఆర్డినేటర్ లక్ష్మాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మాచారి మాట్లాడుతూ పుస్తకాల నిర్వహణ అనేది ప్రతి గ్రూపునకు ముఖ్యమైన అంశమన్నారు. ఒక గ్రూపు సభ్యురాలికి రూ. 2 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు రుణాల రూపంలో ఇచ్చిన సందర్భంలో ఇచ్చిన రుణాలను సక్రమంగా పుస్తక నిర్వాహణ చేస్తే సభ్యులకు అవగాహన.. ఎటువంటి అవరోధాలకు తావు లేకుండా ఉంటుందని తెలిపారు.



శిక్షణలో మాట్లాడుతున్న డీఎం శ్రీనివాస్

డీఎం జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి నెలా సిబ్బంది పర్యవేక్షణలో పుస్తక నిర్వాహణ చేయించాలని సూచించారు. ఏపీఎం సుబ్బారావు, మండల శాఖ అధ్యక్షులు శారద, సీసీలు స్వామి, లక్ష్మి, మాధవి, వీఓఏలు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన చంద్రబాబు


దగ్గుబాడులో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో నాయకులు

దగ్గుబాడు (కారంచేడు): రాష్ట్రంలో నిరంకుశ, ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్ అన్నారు. మంగళవారం దగ్గుబాడులో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌలాలీ, తన్నీరు వెంకట సుబ్బారావు, సుంద్రరావు, ప్రేమ్ కుమార్, గోపతోటి సువర్ణరావు, గ్యారా లాజరు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయండి

పర్చూరు(చినగంజాం): మండల, గ్రామ స్థాయిలో వైఎస్సార్ సీపీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి అన్నారు. పర్చూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ కన్వీనర్ కఠారి అప్పారావు అధ్యక్షతన మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ అంతర్గత విభేదాలు వీడి పార్టీ అభివృద్ధి, గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నూతలపాటి బలరాం, తోకల కృష్ణమోహన్, కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంచాయతీల్లో సమస్యలు పరిష్కరించాలి

చీరాల టౌన్: పంచాయతీల కార్యదర్శులు విధులను సమర్థవంతంగా నిర్వహించి గ్రామ పంచాయతీలను అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని ఎంపీడీఓ బి.శివన్నారాయణ సూచించారు. మంగళవారం మాట్లాడుతూ పెండింగ్ అర్జీలను విచారించినట్లు తెలిపారు. సచివాలయం ద్వారా అందించే సేవలను నిర్దేశిత సమయంలోగా అర్జీదారులకు అందించాలన్నారు.